ప్రజాశక్తి

గురువారం 12 జనవరి 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల







మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

నిరంకుశ జిఒను

రద్దు చేయాల్సిందే..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

▶ మెయిన్‌లో

బాల్యవివాహాలు జరగకుండా చర్యలు

బాపట్ల కలెక్టర్ విజయకృష్ణన్

▶ 8లో

రైతు ఇంట సంక్రాంతి ఏదీ?

- మాండూస్ తుపానుకు పంటలన్నీ నాశనం
- ఆర్థిక కష్టాలతో కొనుగోళ్లపైనా తీవ్ర ప్రభావం
- ఊళ్లకు వచ్చేవాళ్లకూ బస్సుల్లో రెట్టింపు ఛార్జీలు



తుపానుకు పంట దెబ్బతినడంతో.. పొగాకును పీకేస్తున్న రైతులు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాండూస్ తుఫాను సంక్రాంతి పండుగపై తీవ్ర ప్రభావమే చూపుతోంది. జిల్లాలో ఆశించిన స్థాయిలో సంక్రాంతి శోభ కనిపించడం లేదు. అన్ని రకాల పంటలూ దెబ్బతినడంతో రైతుల ఇళ్లల్లో సంక్రాంతి కనిపించడం లేదు. సాధారణంగా అన్ని రకాల పంటలూ పండుగకు ఇంటికి చేరేవి. ఇప్పుడు వర్షాలకు అన్నీ సర్వనాశనమయ్యాయి. ధాన్యం తడిసిపోయింది. మినుములు పోయాయి. బొబ్బర్లు దెబ్బతిన్నాయి. ఏ పంట కూడా సరిగా చేతికి రాలేదు. నష్టం భారీగానే ఉంది.

లక్ష ఎకరాల్లో వివిధ రకాల పంటలు దెబ్బతిన్నాయి. రూ.500 కోట్లకు పైగానే నష్టం జరిగినట్లు అంచనా. సజావుగా ఉంటే ఇదంతా చలామణిలో ఉండేది. ఇప్పుడు పెట్టుబడి వర్షాల పాలైంది. రైతుల ఇళ్లలో నిర్వేదం కనిపిస్తోంది. దీని ప్రభావం సంక్రాంతిపైనా పడింది. వారం ముందుగానే సంబరాలు మొదలయ్యేవి. ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. ముగ్గుల పోటీలు మొదలు ఆటపాటలు, అన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలు జోరుగా సాగేవి. ఇప్పుడు వాటి ఊసే కనిపించడం లేదు. అక్కడక్కడా మొక్కుబడిగానే జరుగుతున్నాయి. ప్రభుత్వపరంగానూ పండుగను అంత ప్రాధాన్యతగా తీసుకోలేదు. గడపగడపకూ ప్రభుత్వంపైనే నేతలు దృష్టి సారించారు. సాంప్రదాయ కార్యక్రమాలు కూడా కనుమరుగయ్యాయి. వ్యవసాయం దెబ్బతినడంతో దాని ద్వారా వచ్చే ఆదాయాలు పోయాయి. రైతులతో పాటు అన్ని అనుబంధ రంగాలపై దీని ప్రభావం పడింది. వ్యవసాయ కూలీలకు పనులు పోయాయి. రోజువారీ పనులు బిజీగా ఉండే ఈ సీజన్‌లో పెద్దగా పనులు లేవు. పచ్చాకు కొడుతూ.. అల్లుతూ గ్రామాల్లో సందడిగా ఉండేది. పొగాకు భారీగా దెబ్బతినడంతో పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. దాన్ని నమ్ముకున్న వారికీ ఆదాయాలు చేజారాయి. ఆదాయం ఎక్కడ నుంచి రావాలో అక్కడే నష్టం జరిగింది. జనం కొనుగోలు శక్తి పడిపోయింది. ఫలితంగా వ్యాపార వర్గాల్లోనూ నిస్తేజం కనిపిస్తోంది. దుకాణాలు కళ తప్పాయి. కిటకిటలాడే దుకాణాలు వెలవెలబోతున్నాయి. పండుగ పేరుతో జరిగే కొనుగోళ్లు సగానికి సగం తగ్గాయి. ఏ వ్యాపారిని కదిలించినా వ్యాపారాలు లేవని పెదవి విరుస్తున్నారు. కొత్త బట్టల కొనుగోళ్లు తగ్గాయి. ఇటీవల పెద్దపెద్ద మాల్స్ వచ్చాయి. ▶ 2లో

ఫలించిన 'దీక్ష'

- వ్యవసాయ కార్మిక సంఘం పోరాటంతో స్పందించిన అధికారులు
- ఆక్రమితదారులకు నోటీసులు
- రిలే దీక్షలు తాత్కాలికంగా వాయిదా

ప్రజాశక్తి-బల్లికురవ

కూకట్లపల్లిలో పేదల భూములు పెత్తందారులు ఆక్రమించడాన్ని వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టిన రిలే దీక్షలు ఫలించాయి. పేదల పోరాటానికి స్పందించిన రెవెన్యూ అధికారులు అక్రమితదారులకు నోటీసులు అందజేశారు. దీంతో దీక్షలను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సంఘం నాయకులు తెలిపారు.

బల్లికురవ మండలం, కూకట్లపల్లిలో 1980లో 300 మంది పేదలకు అప్పటి ప్రభుత్వం 150 ఎకరాలను పంపిణీ చేసింది. కాలక్రమంలో ఆ భూములను పెత్తందారులు ఆక్రమించి.. సాగు చేసుకుంటున్నారు. బాధితులు ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్నా.. ఫలితం లేకపోయింది. ఈ నేపథ్యంలో పేదలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఐదు రోజుల క్రితం బల్లికురవ తహాశీల్దారు కార్యాలయం వద్ద రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ప్రారంభించారు. దీక్షలకు సీపీఎం, బీఎస్పీ వంటి రాజకీయ పార్టీలతో పాటు సిఐటియు, కెవిపిఎస్ లాంటి ప్రజాసంఘాలు కూడా మద్దతు ▶ 2లో



రిలే దీక్షలను ప్రారంభిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు (ఫైల్)

కడలూరు బోట్లను తరిమేశారు.!

- నిబంధనలకు విరుద్ధంగా సోనా బోట్లతో చేపల వేట
- వెంబడించిన మత్స్యశాఖ అధికారులు
- వలలను వదిలేసి.. వెళ్లిపోయిన సోనా బోట్లు..




మర బోట్లపై వెళుతున్న అధికారులు, పోలీసులు

ప్రజాశక్తి-కొత్తపట్నం

నిబంధనలకు విరుద్ధంగా సముద్రంలో చేపల వేట కొనసాగిస్తున్న చెన్నై కడలూరుకు చెందిన సోనా బోట్లను మత్స్యశాఖ అధికారులు బుధవారం తరిమేశారు. నిబంధనల ప్రకారం సోనా(పెద్ద) బోట్లు తీరం నుంచి 20 కిలోమీటర్ల దూరంగా చేపల వేట చేసుకోవాలి. కానీ కడలూరుకు చెందిన సోనా బోట్లు కొత్తపట్నం తీరానికి ఐదు కిలో మీటర్ల దూరంలోనే చేపల వేట చేయడంతో ఇక్కడి మత్స్య కారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మత్స్యశాఖ అధికారుల సాయంతో బుధవారం సోనా బోట్లను తరిమేశారు.

కొత్తపట్నం సముద్రతీరంలో ఐదు కిలోమీటర్ల దూరంలో కడలూరుకు చెందిన సోనా బోట్లు వేట చేయడాన్ని మత్స్యకారులు గమనించి.. మత్స్యశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో మత్స్యశాఖ అధికారులు గ్రామస్తుల సహకారంతో కడలూరు బోట్లను అడ్డుకోవడానికి నిజాంపట్నం నుండి సోనా బోటును తెప్పించి.. దాని సాయంతో ▶ 2లో



సోనా బోటు

ఫలించిన 'దీక్ష'

(మొదటిపేజీ తరువాయి)

పలికాయి. ఆక్రమితదారులకు చట్టపరంగా నోటీసులు అందించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో స్థానిక తహశీల్దారు సీతారత్నం ఆక్రమితదారులకు బుధవారం నోటీసులు పంపారు. దీక్షలను విరమించాలని దీక్షాపరులకు సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇది పేదల విజయమని, తాత్కాలికంగా రిలే నిరాహార దీక్షలను వాయిదా వేస్తున్నామని అన్నారు. రాబోయే కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ భూమి దక్కేవరకు బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని, అందుకు పేదలంతా ఐక్యంగా కలిసి ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో భూదాన కమిటీ సభ్యులు ముట్లూరు లాబాను, వేల్పుల ఏవో, తంగిరాల సామేలు, బాలరాజు పాల్గొన్నారు.

కడలూరు బోట్లను తరిమేశారు.!

(మొదటిపేజీ తరువాయి)

కడలూరు బోట్లను అడ్డుకోవడానికి ప్రయత్నం చేయగా.. నిజాంపట్నం నుండి వస్తున్న సోనా బోటు మధ్యలో మిషన్ ఆగిపోవడంతో బోటు కదల్లేని పరిస్థితి ఏర్పడింది. మత్స్యశాఖ జెడి చంద్రశేఖర్ సూచనలతో ఏడి ఉషాకిరణ్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని స్థానికంగా ఉన్న రెండు ఇంజిన్లు గల మూడు మర బోట్లను తీసుకొని మత్స్యశాఖ అధికారులు, మెరైన్ పోలీసులు, గ్రామ కాపులు సాయంతో బందంగా ఏర్పడి సోనా బోట్లను వెంబడించారు. ఈ మర బోట్లలో ఉన్న పోలీసులను, అధికారులను చూసి. మడనూరు రెండు వలలను వదిలేసి.. పారిపోయాయని ఏడీ ఉషాకిరణ్ తెలిపారు. సముద్ర తీర మత్స్యకార్మిక యూనియన్ అధ్యక్షులు గొల్లపోతు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి దాడులు చేయడం వల్ల సోనా బోట్లు సముద్ర తీరప్రాంతానికి రాకుండా చూడొచ్చని తెలిపారు. సముద్రం లోపల సుమారు 50 సోనా బోట్లు ఉన్నట్లు చెప్పారు. ఇక్కడి మత్స్యకారులు రాత్రి సమయంలో వేటకు వెళ్లాలంటే కడలూరు బోట్ల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. కడలూరు బోట్లను అరికట్టడానికి ప్రత్యామ్నాయంగా మన జిల్లాకు సోనా బోటు కావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మత్స్యశాఖ శాఖ ఏడి ఉషా కిరణ్, ఎఫ్డిఓ ఆశ, మెరైన్ సీఐ కె.శ్రీనివాసరావు, గ్రామ కాపులు తమ్మి వెంకటేశ్వర్లు, సైతం పోతురాజు, సింగోతు వెంకటస్వామి, సముద్రతీర మత్స్య కార్మిక యూనియన్ అధ్యక్షులు వాయిల శ్రీనివాసరావు, సొసైటీ ప్రెసిడెంట్ పెద్ద సింగు వెంకటేశ్వర్లు, చిన్న లక్ష్మయ్య, సాగరమిత్రలు పాల్గొన్నారు.

రైతు ఇంట సంక్రాంతి ఏదీ.?

(మొదటిపేజీ తరువాయి)

పలు ఆఫర్లతో ఆకర్షించే యత్నం చేసినా జనం చేతిలో డబ్బులు లేక కొనడం కష్టంగానే మారింది. వాహనాలు, జ్యూలరీ, దుస్తులు ఇలా అన్ని రకాల దుకాణాల్లో కొనుగోళ్లు తగ్గాయని చెబుతున్నారు. తిండికి సంబంధించినవే అర కొరగా కొంటున్నారు. సంక్రాంతి వంటకాలు కూడా పెద్దగా కనిపించడం లేదు. రెడీమేడ్‌గా తయారు చేస్తున్న పిండి వంటలపై దృష్టి సారించారు. ఆర్థిక సంక్షోభం కూడా ప్రభావం చూపింది. అమెరికాలో ఉద్యోగాలు పోవడంతో గ్రామాల్లోనూ అలజడి రేగుతోంది. చాలామందికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు పోయాయనే చర్చ కూడా సాగుతోంది. అక్కడ నుంచి ఇక్కడకు వచ్చే డబ్బులు కూడా తగ్గాయి. ఇదొక పెద్ద ప్రభావం చూపింది. పండుగకు వచ్చేవాళ్ల సంఖ్య కూడా తగ్గిందని సమాచారం.ఈ సారి సంఖ్య తగ్గినట్లు కనిపిస్తోంది. ప్రైవేటు బస్సుల్లోనూ ఛార్జీలు భారీగా పెంచారు. రెట్టింపు ఛార్జీలు తీసుకుంటున్నారు.ఇక రాజకీయ పార్టీలు కూడా పోరుబాటలో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబరు 1పై పోరాటం చేపట్టాయి. భోగి పండుగ రోజున జీవో ప్రతులను దహనం చేసే కార్యక్రమాలు చేపట్టారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి రాజకీయపార్టీలు కూడా మద్దతుగా పాల్గొంటున్నాయి. భోగి పండుగ రోజునే పోరాటం చేపడుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా జనం ఖాతాల్లో డబ్బులు పడే పథకం రాలేదు. వేలాది మందికి పింఛన్లు పోయాయి. ఒంటరి మహిళలు, వృద్ధులు తీవ్ర మనస్తాపంతో ఉన్నారు. పండుగకు వచ్చే డబ్బులు చేజారాయి. ఏదేమైనా ఇలా అన్ని వర్గాల్లోనూ సంతృప్తి పెద్దగా కనిపించడం లేదు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

హనుమంతునిపాడు : అర్హత కలిగిని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో గడపగడకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాయం సావిత్రి, సింగిల్ విండో అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపి గాయం బలరాంరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం కష్ణారెడ్డి, వైస్ ఎంపిపి కొదమల బెంజిమెన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

మద్దిపాడు : విశ్రాంత గంథపాలకుడు జి. నరసింహారావు తన సొంత నిధులతో మద్దిపాడు పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. తనకు వచ్చే పింఛనులోని కొంత నగదుతో ఈ దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డి.యలమంద, ఎన్.సత్యనారాయణ కె.సుబ్బారావు డి. రామారావు, గంటా కోటేశ్వరరావు ఇ. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 7వార్డు కొత్తూరులో సీసీరోడ్డు, సైడుకాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ ,వార్డు కౌన్సిలర్ తమ్మినేని సుజాతారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డివిఎస్. నారాయణరావు, వైసిపి నాయకులు సంగు సుబ్బారెడ్డి, 2వవార్డు కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పంటలు పరిశీలన

కొండపి : మండల పరిధిలోని పెదకండ్లగుంట గ్రామంలో రైతులు సాగు చేసిన కంది, శనగ పంటలను ఎఒ వి.రాము, ఆత్మ పీడీ, ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం కోఆర్డినేటర్, కొండపి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ అన్నపూర్ణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ కంది పంటకు మరుకా మచ్చల పురుగు ఆచినట్లు తెలిపారు. దానికి నివారణకు వేప నూనె కషాయంలో ఇమమెక్టిన్ బెంజోట్ లేదా లాండ్ సహాల్రోత్రిన్ కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. శనగలో శనగపచ్చ పురుగు నివారణకు వేప నూనెలో క్లోరోపైరిఫోస్, అసిఫేట్ కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిఎ మహేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

రూ.5లక్షల ఎల్‌ఒసి అందజేత

పెద్దదోర్నాల : మండల పరిధిలోని చిన్న దోర్నాల గ్రామానికి చెందిన కోటేశ్వరి, ఏసోబు దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం గురించి వైసిపి మండల కన్వీనర్ ఘంటా రమణారెడ్డి, ఎంపిపి గుమ్మా పద్మజా యల్లేష్, వైస్ ఎంపిపి నాగయ్య రాష్ట్ర పురపాలక, పట్టణ అభివద్ధి శాఖ మంత్రి అదిమూలపు సురేష్ దష్టికి తీసుకెళ్లారు. స్పందించి మంత్రి హెల్త్ సెక్రటరీతో మాట్లాడి రూ. 5 లక్షల ఎస్టిమేషన్ ఎల్‌ఒసి లెటర్‌ను మంత్రి సురేష్, ఆయన తనయుడు ఆదిమూలపు విశాల్ బాధితుల కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు.



పోటీలను ప్రారంభిస్తున్న ఆలయ ఇఒ వరదా రెడ్డి

ట్రాక్టర్ రివర్స్ పోటీలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సంక్రాంతి సందర్భంగా దేవదాయ ధర్మదాయ శాఖ, కొప్పోలు ఊరచెరువు ఆధ్వర్యంలో ట్రాక్టర్ ట్రక్కులతో రివర్స్ పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీలకు చెన్నకేశవస్వామి ఆలయ ఇఒ వరదారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరదారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళలకు ముగ్గుల పోటీలు, రైతులకు ట్రాక్టర్ ట్రక్కులతో రివర్స్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ట్రాక్టర్ రివర్స్ పోటీల్లో ప్రథమ బహుమతిని అల్లూరు గ్రామానికి చెందిన పల్లాబత్తిన వెంగయ్య, ద్వితీయ బహుమతిని గుత్తికొండవారిపాలెంకు చెందిన నూనె అంజిరెడ్డి, తృతీయ బహుమతిని కొప్పోలు గ్రామానికి చెందిన కాట్రగడ్డ వెంకట కృష్ణారావు సాధించినట్లు తెలిపారు. విజేతలకు సంక్రాంతి పండుగ రోజున బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శ్రీనివాసరారెడ్డి, దివి రామయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

క్షేత్రస్థాయిలో స్పందన కార్యక్రమాన్ని కచ్చితంగా నిర్వహించాలని, ప్రజల సమస్యలు అక్కడే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలోనే సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలకు నమ్మకం కలిగేలా పనిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ విషయంపై సచివాలయాలలోని. వాలంటీర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని స్పందన పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. సర్వీసులు మీ-సేవ ద్వారా కాకుండా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారానే నిర్దిష్ట గడువులోగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేసే సిబ్బంది ఉదయం, సాయంత్రం కచ్చితంగా బయోమెట్రిక్ హాజరు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆయుష్మాన్ భారత్ ఈకెవైసిని త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో జరిగే ప్రతి వివాహాన్ని మహిళా పోలీసులు తప్పనిసరిగా రిజిస్టర్ చేయాలన్నారు. కళ్యాణమస్తు పథకానికి సంబంధించిన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. వైఎస్ఆర్ బీమా పథకం లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. జగనన్న తోడు పథకంలో మంజూరైన రుణాలను లబ్ధిదారులకు అందించడంలో జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చే అర్జీలను పరిష్కరించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న క్లాప్ మిత్ర జీతాలను చెల్లించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించాలన్నారు. సేకరించిన చెత్తను చెత్తనుండి సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు. ప్రజలు తమ ఇళ్ల లోనే తడి, పొడి చెత్తను వేరుచేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఎస్‌డబ్ల్యుపిసి షెడ్లను ఈఒపిఆర్‌డి, ఎంపిడిఒ, స్పెషల్ ఆఫీసర్లు తనిఖీలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న షెడ్ల నిర్మాణాలకు అంచనాలు పంపించి మంజూరు తీసుకుని నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. ఈ షెడ్ల నిర్మాణాలకు సంబంధించిన భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నాడు - నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ పనులలో స్పష్టమైన పురోగతి కనిపించాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఒ డి.వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ పేరయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి బి.విజయ భాస్కర్, సచివాలయాల జిల్లా ఇన్‌ఛార్జి ఉషారాణి, డిఆర్‌డిఎ పీడీ బి బాబూరావు, మెప్మా పీడీ టి రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ దినేష్ కుమార్



పోలీసుల అదుపులో జూదరులు

కోడిపందెం జూదరుల అరెస్ట్

ప్రజాశక్తి-సింగరాయ కొండ

సింగరాయకొండ మండలం సోమ రాజుపల్లి పొలాల్లో బుధవారం సెబ్ ఎస్ఐ దయాకర్, సిబ్బంది కోడిపందేలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఒక కోడి, రెండు కత్తులు, ఒక బైకు సీజ్ చేసి తదుపరి చర్యల నిమిత్తం సింగరాయకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఫిరోజా ఫాతిమాకీ స్వాధీనపరిచారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెట్రోల్ పోసుకొని వివాహిత ఆత్మాహత్యాయత్నం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

కుటుంబ కలహాల నేపథ్యంలో మానసికస్థితి కోల్పోయిన వివాహిత పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకొని ఆత్మహత్యా యత్నం చేసిన ఘటన మార్టూరులో బుధవారం చోటుచేసుకుంది. 108 సిబ్బంది నాగేశ్వరమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక గొట్టిపాటి హనుమంతరావు కాలనీకి చెందిన మిరియాల వెంకటేశ్వర్లు, అంజమ్మ దంపతుల కుమార్తె ఉప్పుటూరి పార్వతిని నర్సరావుపేటకు చెందిన ఏడుకొండలుకు ఇచ్చి వివాహం చేశారు. అనంతరం భర్తతో ఏర్పడిన మనస్పర్థల కారణంగా పార్వతి మానసిక స్థితి కోల్పోవడంతో తల్లి దండ్రులు కుమార్తెను, నాలుగు సంవత్సరాల మనవరాలిని నర్సరావుపేట నుంచి మార్టూరులోని తమ ఇంటికి తీసుకొచ్చారు. స్థానికంగా కూలి పనులకు వెళుతున్న పార్వతి బాటిల్‌లో పెట్రోల్ తెచ్చుకొని బుధవారం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో మీద పోసుకొని నిప్పు అంటించుకుంది. మంటలకు తాళలేక కేకలు పెట్టడంతో స్థానికులు గమనించి మంటలార్పారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది 90శాతం శరీరం కాలిన గాయాలతో ఉన్న పార్వతిని గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు తరలించారు. పార్వతి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.



కాలిన గాయాలతో పార్వతి

హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

భార్యను హత్య చేసిన కేసులో నిందితుడైన భర్తకు జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. మార్టూరు ఎస్ఐ ఎస్వీ రవీంద్రారెడ్డి బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం లింగంగుంట గ్రామానికి చెందిన మెడబలిమి ప్రేమ్ సాగర్ అనే వ్యక్తికి మార్టూరు మండలం తాటివారిపాలెం గ్రామానికి చెందిన కోటమ్మతో 2011లో వివాహం జరిగింది. పెళ్లైన కొద్దిరోజులకే భార్య మీద మీద అనుమానం పెంచుకున్న సాగర్ ఆమెను వేధింపులకు గురిచేస్తున్నాడు. భర్త పెట్టే హింసలు భరించలేక కోటమ్మ పుట్టింటికి వెళ్లింది. ఈ నేపథ్యంలో అదే సంవత్సరం జూన్ 15వ తేదీన తాటివారిపాలెంలో ఉపాధి పనులు చేసుకుంటున్న కోటమ్మ వద్దకు ప్రేమ్ సాగర్ వెళ్లి కత్తితో పొడిచి హత్య చేశాడు. ఈ కేసును అప్పటి ఇంకొల్లు సీఐ రాయపాటి శ్రీనివాసరావు పకడ్బందీగా విచారించగా ప్రస్తుత డిఎస్‌పి శ్రీనివాసరావు, మార్టూరు సిఐ షేక్ టి ఫిరోజ్, మార్టూరు ఎస్ఐ రవీంద్రారెడ్డి సాక్షులను సరైన సమయంలో పూర్తి ఆధారాలతో కోర్టులో ప్రవేశ పెట్టడంతో ఒంగోలు కోర్టులో బుధవారం ప్రేమ్ సాగర్‌కు జీవిత ఖైదు, 2 వేల రూపాయల జరిమానా విధించారు. సకాలంలో సరైన సాక్ష్యాలు సేకరించి కోర్టులో ప్రవేశపెట్టిన మార్టూరు సిఐ షేక్ టి ఫిరోజ్, ఎస్ఐ రవీంద్రరెడ్డి, సిబ్బందిని ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

డివైడర్‌ను ఢీకొన్న కారు

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

కారు డివైడర్‌ను ఢీకొన్న ఘటన ఒంగోలు లోని మంగమూరు రోడ్డులో బుధవారం రాత్రి జరిగింది. ఎదురుగా రాంగ్ రూట్‌లో మోటారు సైకిల్ రావడంతో దానిని తప్పించ బోయి మంగమూరు రోడ్డులో ఓ కారు డివైడర్‌ను ఢీకొంది. కారు దెబ్బతింది. ఎవరికీ గాయాలు కాలేదు.



ప్రమాదంలో దెబ్బతిన్న కారు

రేపు మేదరమెట్లకు టిటిడి చైర్మన్

ప్రజాశక్తి-మేదరమెట్ల

టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి శుక్రవారం మేదరమెట్లలో 10 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. టీటీడీ కళ్యాణ మండపం, ప్రజా వైద్యశాల, రావినూతల రోడ్డులో రోడ్డు నిర్మాణం, సైడ్ కాలవల నిర్మాణం, మెయిన్ రోడ్డు మీద వేసిన లైటింగ్‌లను, ఇంటింటికీ కుళాయిల పథకాలను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని గ్రామ సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ కోరారు.

లారీని ఢీకొన్న మినీ లారీ

ముగ్గురికి తీవ్రగాయాలు ● రూ.5 లక్షల విలువైన రెండు పందెపు ఎద్దులు మృతి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ముందు వెళుతున్న వాహనాన్ని వెనుకనే వస్తున్న మినీ లారీ అదుపు తప్పి ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. అందులో తరలిస్తున్న రెండు పందెపు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మార్టూరు సమీపంలోని ఇంటూరి రెసిడెన్స్ వద్ద జాతీయ రహదారిపై బుధవారం వేకువజామున చోటుచేసుకుంది. ఎస్ఐ ఎస్వీ రవీంద్రారెడ్డి కథనం ప్రకారం.. కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన అన్నదమ్ములు మర్రిబోయిన మస్తాన్‌రావు, పాపారావు గత కొన్నేళ్లుగా పందెపు ఎద్దులను పోషిస్తూ.. చుట్టు పక్కల గ్రామాల్లో జరిగే ఎద్దుల పందేల్లో పాల్గొంటుంటారు. ఈ నేపథ్యంలో కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన ఎన్ తేజకు చెందిన టాటా ఏస్ వాహనంలో మంగళవారం కృష్ణా జిల్లా కైకలూరులో నిర్వహించిన ఎడ్ల పరుగు పందెంలో తమ ఎద్దులతో పాల్గొని బహుమతులు పొందారు. అనంతరం తిరిగి తమ స్వగ్రామం పమిడిపాడు బయలుదేరిన వీరి వాహనం మార్టూరు సమీపంలోకి రాగానే ఒక్క సారిగా అదుపుతప్పి ముందు వెళుతున్న వాహనాన్ని బలంగా ఢీకొట్టి, అనంతరం పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో మినీ లారీలో ముందు కూర్చున్న అన్నదమ్ములు మస్తాన్‌రావు, పాపారావు, డ్రైవర్ తేజ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద తీవ్రతకు లారీలో తరలిస్తున్న రూ.5 లక్షల విలువగల రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి. ప్రమాదాన్ని గుర్తించిన వెనుక వాహనదారులు 108 వాహనానికి సమాచారమిచ్చారు. అనంతరం స్థానికుల సహాయంతో మినీ లారీ కేబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ తేజ, మిగతా ఇరువురు క్షతగాత్రులను లారీ నుంచి బయటకు తీసి 108 వాహనంలో గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



కేబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ తేజ

లాల్ బహదూర్ శాస్త్రికి నివాళి

ప్రజాశక్తి-అద్దంకి

భారత దేశ రెండో ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 57వ వర్ధంతి చిన్ని మురళీకృష్ణ కార్యాలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోటరీ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి రోటరీ సభ్యులు నివాళులర్పించారు. లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలను సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిన్ని మురళీకష్ణ, కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు, ఉబ్బా దేవపాలన, అద్దంకి లేవీ ప్రసాద్, పసుపులేటి ఆంజనేయులు, మలాది శ్రీనివాసరావు, మహమ్మద్ రఫీ, చప్పిడి వీరయ్య, కొల్లిపర నాగయ్య, పువ్వాడ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూలో కరణం వెంకటేష్‌బాబు

ప్రజాశక్తి-వేటపాలెం

ముఖ్యమంత్రి జగనన్న నిరుపేదల పక్షపాతి అని చీరాల వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అక్కాయపాలెంలోని రామాపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ కరపత్రాలను అందిస్తూ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎంపిడిఓ ఎంవిఎస్ శర్మ, పంచాయతీ సెక్రెటరీ పర్సం పూర్ణకుమారి, శ్రీనివాసరావు, నాయకులు ఆవుల వెంకటేష్ (కొండలు), జంగిలి రాముడు, దొనంపూడి తిమోతి, పల్లం సురేష్, కర్ర వెంకటేశ్వర్లు, కనగంటి బుజ్జమ్మ, (అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్) గవిని శ్రీనివాసరావు, ఛైర్మన్ కావూరి రమణారెడ్డి, ఛైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, కీర్తి వెంకటరావు, మహిమూద్, యాతం మేరీ బాబు, బండికళ్ళ నరేష్, కట్ట గంగయ్య, పులి వెంకటేశ్వర్లు, బక్కా శివప్రసాద్ రెడ్డి, ఎరిసిపిల్లి రమణ, మచ్చా సువార్త పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న కరణం వెంకటేష్

పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-వేటపాలెం

మండలంలోని దేశాయిపేట పంచాయతీ నీలకంఠపురంలోని అనాథ వృద్ధ శరణాలయ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా దేశాయిపేట పంచాయతీ పారిశుధ్య కార్మికులకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్, ఈవోఆర్డీ, పంచాయతీ ప్రత్యేకాధికారి కె శ్రీనివాసరావు, కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, ఆశ్రమ కన్వీనర్ డాక్టర్ సత్రం మల్లేశ్వరరావు, అధ్యక్షులు గుత్తి విశ్వేశ్వరరావు, కోశాధికారి గుర్రం రంగనాయకులు, జోగేశ్వరరావు, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ట్యాబులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులకు బుధవారం నాడు ట్యాబులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రాఘవరావు ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులకు ట్యాబులను అందజేశారు. ఇప్పటికే ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబులు అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏ సాంబశివరావు, వెంకట్రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డైరెక్టర్ పేరాల వెంకట సురేష్

హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెం మండలం శ్రీ భార్గవి హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముందుగా డైరెక్టర్ పేరాల వెంకట సురేష్, లక్ష్మీ దంపతులు పొంగళ్ళు పొంగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీలు నిర్వహించారు. హరిదాసు, సోదెమ్మ, జంగమదేవర, గంగిరెద్దు వారి వేషధారణలు ప్రత్యేకంగా ఆకర్షించాయి. పలు సంప్రదాయ వేషధారణలు నిర్వహించారు. తదనంతరం భోగి మంటలు బొమ్మల కొలువును ఏర్పాటు చేసి చిన్నారులకు భోగి పండ్లు పోశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పేరాల వెంకట సురేష్ మాట్లాడుతూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియపరచి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, రిజ్వానా, ప్రేమావతి, దివ్య, జీవీ సురేష్ బాబు, చక్రవర్తి, బేబీ, దీవెన, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ, సాయిరామ విద్యార్థుల సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

సంక్రాంతి సంబరాలను ఇంకొల్లు ఆదర్శ మరియు సాయిరామ విద్యా సంస్థల్లో వైభవంగా నిర్వహించారు. బొమ్మల కొలువు, ముగ్గుల పోటీలను పాఠశాల విద్యార్థులు నిర్వహించారు. ముగ్గులను రంగవల్లులతో అందంగా తీర్చిదిద్దారు. అనంతరం రంగు రంగుల పతంగులను ఎగుర వేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ తోటకూర విజయభాస్కర్ విద్యార్థులను అభినందించారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న ఈదుపల్లి సర్పంచ్ చింతల పవన్ కుమార్

నేడు క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-నగరం: బాపట్ల జిల్లా నగరం మండలం ఈదుపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఈనెల 11 నుంచి జరగనున్నాయని ఈదుపల్లి సర్పంచి చింతల పవన్ కుమార్ తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ఈనెల 11 నుంచి 17వ తేదీ వరకు ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, నగరం ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య ఆశీస్సులతో తన ఆధ్వర్యంలో నిర్వహిస్తునామన్నారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి రూ.20,000 ఈదుపల్లి సర్పంచ్ చింతల పవన్ కుమార్, ద్వితీయ బహుమతి రూ.15000 పురం శివ, తృతీయ బహుమతి రూ.10,000 పురం ఠాగూర్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎలాంటి జూద క్రీడలు ఆడకుండా ఉండటం, గ్రామాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడం అని తెలిపారు. నేడు ప్రారంభించిన ఈ పోటీల్లో 40 జట్లు పాల్గొన్నాయని పేర్కొన్నారు. ఈ పోటీలో చింతల కోటయ్య, మూర్తి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

లోటస్ హై స్కూల్‌లో పండుగ సంబరాలు



సంబరాల్లో విద్యార్థులు

ప్రజాశక్తి-శింగరాయకొండ: శింగరాయకొండ లోటస్ హై స్కూల్ కరస్పాండెంట్ నక్కా శ్రీనివాసులు సారథ్యంలో బుధవారం సంక్రాంతి సంబరాలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. చిన్నారుల ముగ్గుల పోటీలు, సాంప్రదాయ వేషధారణ నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా అధ్యాపక సిబ్బందితో పాటుగా న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలి

రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏవీ పుల్లారావు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

విద్యార్థులు హైస్కూలు స్థాయి నుంచే గణితంపై పట్టు సాధిస్తే భవిష్యత్తు బాగుంటుందని ఒంగోలు వివిఎం డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏవీ పుల్లారావు సూచించారు. గంగవరం బాలల సైన్స్ వేదిక ఆధ్వర్యంలో గణిత పితామహుడు శ్రీనివాసరామానుజన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఇంకొల్లు మండలంలోని గంగవరం శ్రీ వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజులపాటు గణిత శాస్త్రం ప్రాథమిక సూత్రాలపై అవగాహన కార్యక్రమాన్ని పుల్లారావు ప్రారంభించారు. ఇంకొల్లు, జె పంగులూరు, గంగవరం పాఠశాలల నుంచి 90 మందికి పైగా విద్యార్థులు కార్యక్రమానికి హాజరయ్యారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఏవీ సుబ్బారావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. రెండు రోజులపాటు జరిగే కార్యక్రమాలకు నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ లెనిన్‌బాబు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. వారితో పాటు గణిత ఉపాధ్యాయులు ఎన్ సమత, నరశింహారావు, పి ఆదినారాయణ పలు గణిత సూత్రాలను గురించి విపులంగా వివరించారు. రెండు రోజుల నిర్వహణకు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కరి శ్రీరామూర్తి-అన్నపూర్ణమ్మల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సహకరించినట్లు ప్రధానోపాధ్యాయులు కె వీరాంజనేయులు వివరించారు. విద్యార్థులకు ప్రజానాట్యమండలి కళాకారిణి జ్యోతి అభ్యుదయ గీతాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వేదిక కన్వీనర్లు వై సిద్దయ్య, ఎన్ బాబూరావు, కరి బాలచంద్రం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గంగవరంలో మాట్లాడుతున్న ఏవీ పుల్లారావు



సమీక్ష నిర్వహిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి బి బాబు నాయక్

లోక్ అదాలత్ నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-అద్దంకి

ఫిబ్రవరి 11న జరిగే జాతీయ లోక్ అదాలతోపై బుధవారం స్థానిక కోర్టు సముదాయంలో బార్ అసోసియేషన్‌లో జూనియర్ సీనియర్ న్యాయవాదులతో సీనియర్ సివిల్ జడ్జి బి బాబు నాయక్ సమీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు కక్షిదారులతో మాట్లాడి ఇరువర్గాల వారిని రాజీ పడవలసిందిగా కోరారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం బుజ్జప్ప, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం శ్రావణి ప్రియదర్శిని, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ హరిబాబు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

బధిర విద్యార్థుల సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలం నాగులపాలెం నాగుబడి రంగయ్య అచ్చమ్మ బధిరుల పాఠశాలను స్థాపించి నిర్వహిస్తున్న డాక్టర్ నాగుబడి సుబ్బారావు సందర్శించారు. అమెరికాలో ఉంటున్న సుబ్బారావు బుధవారం స్వగ్రామానికి వచ్చి పాఠశాలలోని బధిర విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను అధిగమించేందుకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం పర్చూరుకు చెందిన సింధుశ్రీ చేసిన కూచిపూడి, భరతనాట్యం అందరినీ అలరించింది. కార్యక్రమంలో ఎన్ సుబ్బారావు, నాగుబడి వివేక్, ప్రధానోపాధ్యాయులు కె ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కృషి, పట్టుదలతో విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు

ప్రజాశక్తి-చీరాల

విద్యార్థులందరూ చదువులను ఇష్టంతో చదవాలని, తద్వారా మాత్రమే ఉన్నత ఫలితాలు అధిరోహిస్తారని చీరాల ఒకటో పట్టణ సీఐ వి మల్లికార్జునరావు అన్నారు. బుధవారం స్థానిక భారతి డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ ఎం బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిఐ వి మల్లిఖార్జునరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ విలువైన కాలాన్ని సద్వినియోగం చేసుకుని కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయశంకర్ ప్రసాద్ అధ్యాపకులు రమేష్, డిఆర్‌జె అనురాధ, రోశయ్య, సురేష్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ మల్లిఖార్జునరావు

ఆటల పోటీల్లో 'సెయింట్ ఆన్స్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-వేటపాలెం

జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు సెయింట్ ఆన్స్ కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు తెలిపారు. జనవరి 5,6,7 తేదీల్లో ఒంగోలులోని డిఎ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీల్లో తమ కళాశాలకు చెందిన గుత్తి విజయ్‌కుమార్ బ్యాడ్మింటన్ ఆటల్లో ద్వితీయ, డబుల్స్‌లో వెంకట శివతేజ, విజయ్‌కుమార్‌లు ద్వితీయ స్థానం సాధించారన్నారు. ఈ సందర్భంగా బుధవారం తమ కళాశాలలో అభినందన సభ నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ మొయిద వేణుగోపాలరావు, డిప్యూటీ డైరెక్టర్ విజయభాస్కర్, కోర్డినేటర్ అమర్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసు పాల్గొన్నారు.



ఆటల్లో గెలుపొందిన విద్యార్థులతో కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, అధ్యాపక బృందం

చదువు, సేవల మేలు కలయిక

మానవత్వం చాటుకుంటున్న ఉపాధ్యాయిని రూతు

ప్రజాశక్తి-పంగులూరు

తరగతి గదిలో విద్యార్థులు అందరూ ఉన్నా వారిలో నయోమి మాత్రం కనిపించలేదు. నయోమి ఎందుకు రాలేదు అని విద్యార్థులందరినీ అడిగింది ఆ ఉపాధ్యాయిని. నయోమికి జ్వరం వచ్చిందని విద్యార్థులు చెప్పారు. వెంటనే నయోమి ఇంటికి వెళ్లారు ఉపాధ్యాయిని. జ్వరంతో మంచం మీద మూలుగుతున్న నయోమిని చూసి బాధపడ్డారు. సాయంత్రం భర్తతో కలిసి నయోమికి టాబ్లెట్లు, పండ్లు తీసుకెళ్లి ఇచ్చి, కొంతసేపు అక్కడే కూర్చుని జాగ్రత్తలు చెప్పి వచ్చారు. విద్యార్థులకు చదువు చెప్పటమే కాకుండా వారి బాగోగులు కూడా చూసుకుంటూ వారిలో మనోధైర్యాన్ని నింపుతున్నారు మండలంలోని చిన్న మల్లవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని పి రూతు.

రూతు స్వగ్రామం పంగులూరు. ఆమె తండ్రి రాజారావు క్రైస్తవ సంస్థ ద్వారా ఈ ప్రాంతంలో అనేకమంది పేదలకు సహాయపడ్డాడు. తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న రూతు కూడా వృత్తి రీత్యా ఉపాధ్యాయురాలు అయినప్పటికీ ఆ వృత్తిలోనే విద్యార్థులను ఆప్యాయంగా చూసుకుంటూ వారికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటూ తన వంతు సహాయం చేస్తున్నారు. ప్రస్తుతం చిన్నమల్లవరంలో పని చేస్తున్న ఆమె విద్యార్థుల పట్ల ఎంతో ప్రేమానురాగాలు కురిపిస్తూ ఉంటుంది. విద్యార్థి నయోమి తండ్రి రాజేష్‌కు రెండేళ్ల క్రితం ప్రమాదం జరిగి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. తల్లి కూలి డబ్బులతో ఆ కుటుంబం జీవనం సాగిస్తోంది. ఆ కుటుంబంలో చక్కగా చదువుకుంటున్న నయోమికి ఆరోగ్యం బాగాలేదు అన్న విషయం ఉపాధ్యాయురాలు రూతును ఆవేదన గురిచేసింది. రూతు అంతకుముందు ఇదే మండలంలోని తూర్పు తక్కెళ్లపాడు గ్రామంలో పనిచేసింది. ఆ పాఠశాలలో కూడా పేద విద్యార్థులను గుర్తించి వారికి సొంత డబ్బులతో బట్టలు కొనిచ్చింది. తండ్రి రాజారావు, తల్లి విద్యావతిలు చనిపోయిన రోజుల్లో ప్రతి ఏటా పాఠశాలలో విద్యార్థులందరికీ భోజనాలు పెట్టిస్తుంది. తల్లి తండ్రి పేరుతో విద్యార్థులకు భోజనాలు పెట్టడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని రూతు తెలిపారు. అంతేకాకుండా కొందరు వితంతు మహిళలను గుర్తించి వారికి చీరలు అందజేస్తున్నారు. ఇలా ప్రతి ఏటా ఎంతో కొంత పేద వాళ్లకు ఉపయోగపడాలి అనే ఉద్దేశంతో ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు చదువు చెప్పటమే కాకుండా, సామాజిక సేవలో కూడా ఆమె చేస్తున్న కృషికి విద్యార్థులంతా ముచ్చటపడుతున్నారు. 'మా టీచర్ మంచివారు' అంటూ కితాబిస్తున్నారు. ఆమె సేవలు మరింతగా కొనసాగాలని ఆశిద్దాం..





విద్యార్థిని నయోమితో ఉపాధ్యాయిని రూతు, విద్యార్థులకు భోజనం వడ్డిస్తూ..

టిడ్కో ఇళ్లకు రుణాలు మంజూరు చేయాలి

నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

లబ్దిదారుల వాటాతో నిర్మించే టిడ్కో ఇళ్లకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు కోరారు. పట్టణ స్థాయి బ్యాంకర్ల సమావేశం కార్పొరేషన్ కార్యాలయం లోని కమిషనర్ ఛాంబర్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మొత్తం 4,128 టిడ్కో ఇళ్లు మంజూరైతే అందులో బ్యాంకు రుణాల కోసం 1,584 ఇళ్ల దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు బ్యాంకర్లు కేవలం 416మందికే బ్యాంకు రుణం మంజూరు చేసినట్లు తెలిపారు. మిగిలిన 1168 మందికి కూడా రుణాలు త్వరగా ఇవ్వాలని కోరారు. జగనన్న తోడు, పిఎం స్వనిధి లోన్స్, జగనన్న కాలనీ లోన్స్ కూడా త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. లీడ్ బ్యాంకు మేనేజర్ యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి బ్యాంకు మేనేజర్‌తో ముఖాముఖి చర్చించి నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ సమావేశంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ కొండయ్య, సూర్యప్రతాప్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అవాకులు,చవాకులు పేలితే సహించేది లేదు

మేయర్ గంగాడ సుజాత



మాట్లాడుతున్న మేయర్ సుజాత

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

తనపై, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మీద టిడిపి నాయకులు అసత్య ఆరోపణలు, అవాకులు, చవాకులు పేలితే సహించేది లేదని నగర మేయర్ గంగాడ సుజాత తెలిపారు. వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. తాను 25ఏళ్లుగా ఒంగోలులోనే ఉంటున్నానని, 15ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని తెలిపారు. తాను స్థానికురాలిని కాదని టిడిపి నాయకులు మాట్లాడటం హాస్యా స్పదంగా ఉందన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో శాశ్వత అభివృద్ధి అనేది బాలినేని శ్రీనివాసరెడ్డి ద్వారానే సాధ్యమని చెప్పారు. ఒంగోలు నగరంలో నిర్వహిస్తున్న గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి వస్తున్న ప్రజాదరణ చూసి టిడిపి నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైసిపి బిసిసెల్ జిల్లా అధ్యక్షుడు కఠారి శంకర్, యువజన విభాగం అధ్యక్షుడు గంటా రాము, కార్పొరేటర్లు ఈదర వెంకట సురేష్‌బాబు, తాడి కృష్ణలత తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు



దర్శిలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న బూచేపల్లి వెంకాయమ్మ



మార్కాపురంలో మాట్లాడుతున్న జంకె వెంకట రెడ్డి

ప్రజాశక్తి - దర్శి

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. స్థానిక గౌతమి గ్రామర్ స్కూల్‌లో కరస్పాండెంట్ పి. రాజశేఖరరెడ్డి అధ్యక్షతన సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలను జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో వైఎస్‌పిపి సోము దుర్గారెడ్డి, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.ఎం.బాషా తదితరులు పాల్గొన్నారు. తాళ్లూరు ఎబిసి పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇన్‌ఛార్జి మద్దిశెట్టి రవీంద్ర, స్కూల్ కరస్పాండెంట్ తూము శ్రీనివాసరెడ్డి, ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, ఎంఇఒ సుబ్బయ్య, మండల కోఆప్షన్ మెంబరు షేక్ కరిముల్లా, సర్పంచులు చార్లెస్, వలి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** మండల పరిధిలోని భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాలలో చైర్మన్ బట్టు రమణా రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది బాషా, పవన్ మధు, కాశిరాములు నాయక్, మల్లికార్జున, రవి నాయక్, కమల పద్మజ పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణ, పాఠశాల ఫైనాన్షియల్ ఎగ్జిక్యూటివ్ శ్రీధర్ గుప్తా, బ్రాంచ్ డెవలప్‌మెంట్ మేనేజర్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ షరీఫ్, ఇన్‌ఛార్జి రెహమాన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాల కృష్ణ, పాఠశాల ఇన్‌ఛార్జులు కృష్ణ కుమారి, మహాలక్ష్మి, గౌస్, వసుమతి పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** మండల పరిధిలోని హిజ్రాలపాడు, కొనకనమిట్ల, ఎదురాళ్లపాడు, ఎవి హిందూ పాఠశాలలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. హరిదాసు వేషధారణతో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాలల ఆవరణలో భోగిమంటలు వేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గాయం కాశిరెడ్డి, వి.మస్తాన్, ఉపాధ్యాయులు ఎస్‌కెజె.మస్తాన్, రహీం, సాయిలక్ష్మి, సుస్మితారాణి, ఖాదర్, విన్సీస్రా తదితరులు పాల్గొన్నారు. **టంగుటూరు :** స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ సంక్రాంతి పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్, డ్యాన్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మూర్తి, ఎ.జి. రమణబాబు, స్టూడెంట్స్ డీన్ ఆర్ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. **కనిగిరి :** స్థానిక ఐకిడ్స్ పాఠశాలలో సంక్రాంతి ముందస్తు సంబరాలు పాఠశాల డైరెక్టర్ రజియా,ప్రిన్సిపల్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- ఒంగోలు, మంగమూరు రోడ్ లోని చైతన్య స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా చేపట్టారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.



ఒంగోలు శ్రీచైతన్యస్కూల్‌లో...

- ఒంగోలు, సమతానగర్‌లోని శ్రీ గాయత్రి గ్రామర్ స్కూల్‌లో కరస్పాండెంట్ రామలక్ష్మి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. వివిధ వేషధారణలలో చిన్నారులు అలరించారు.

మార్కాపురం : స్థానిక వాసవీ విద్యానికేతన్‌లో పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ కందేపు రంగయ్య అధ్యక్షతన సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి విద్యార్థులపై భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. చిన్నారులు వివిధ రకాల వేషధారణలతో అలరించారు వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ లీడర్ గోళ్ల వరలక్ష్మి, మాజీ కౌన్సిలర్ చిర్లంచెర్ల లీలావతి, వాసవీ క్లబ్ లీడర్ సూరె ఉమాదేవి, చాటకొండ రాధ, సోమశేఖర్ పాల్గొన్నారు.

ఓసాయి వికాస్ విద్యానికేతన్‌లో....

స్థానిక ఓసాయి వికాస్ విద్యానికేతన్ అప్పర్ ప్రైమరీ లోముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో దర్శనమిచ్చారు. అనంతరం కోలాట ప్రదర్శనలు, భోగిపండ్ల వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కర స్పాండెంట్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కనిగిరిలో...



పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో...



ఒంగోలు శ్రీగాయత్రి గ్రామర్ స్కూల్‌లో..



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బేస్తవారిపేట : క్రమ శిక్షణతో కూడిన విద్య ఉన్నత స్థాయికి చేరు స్తుందని విశ్రాంత ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. మండలపరిధిలోని పిటికాయగుళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987–88 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు మద్దుల సుబ్బారెడ్డి, కాల్వ శ్రీనివాసులు, సత్యనారాయణ, శివప్రసాద్, కొండా సుబ్బారెడ్డి, అల్లా బకాష్ మాట్లాడుతూ క్రమశిక్షణతో తాము విద్యార్థులను తీర్చిదిద్దిన ఫలితం మిమ్మల్ని చూస్తే తెలుస్తుందని ప్రశంసించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

13న ముగ్గుల పోటీలు

నాగులుప్పలపాడు : సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో సంతూరు మరియు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 13న ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వాసవీక్లబ్ ఇంటర్ నేషనల్ ఉపాధ్యక్షుడు కొంజేటి వెంకటసురేష్ బాబు తెలిపారు విజేతలకు మొదటి బహుమతిగా రిఫ్రిజరేటర్, ద్వితీయ బహుమతిగా ఎలక్ట్రికల్ గ్రైండర్, తృతీయ బహుమతిగా మిక్సీ, నాల్గవ బహుమతిగా కుక్కర్ అందజేయనున్నట్లు తెలిపారు. మరో పది మందికి కన్సో లేషన్ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు తమపేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

దర్శి : రెవెన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామాలలో సమస్యలు పేరుకు పోయాయని తెలిపారు. వాటిని త్వరగా పరిష్క రించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు తహశీల్దారు శ్రావణ్‌కుమార్, మండలాల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అగ్రహారంలో ధనుర్మాస వేడుకలు

చీమకుర్తి : మండల పరిధిలోని కె. అగ్రహారంలోని శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో కృష్ణసాయి గ్రానైట్ అధినేత శిద్దా వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర గౌరవా ధ్యక్షురాలు శిద్దా లక్ష్మీపద్మావతి, వాసవీ గ్రానైట్స్ అధినేత శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా జయశ్రీ పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలి : సిఐ


మార్కాపురం : మార్కాపురం పట్టణం, మండలంలో ఇటీవల వరస చోరీలు జరుగుతున్నాయని, చోరీలకు పాల్పడే వారి భరతం పట్టేందుకు ప్రజలు సహకరించాలని సిఐ ఎం.భీమానాయక్ విజ్ఞప్తి చేశారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తున్న వారి వివరాలను సమీపంలోని మహిళా పోలీస్‌లకు, లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. దొంగల ఆట కట్టించేందుకు మార్కాపురం పట్టణం, మండల ప్రాంతాలలో ప్రత్యేక పోలీసు బందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అగంతకుల సమాచారాన్ని 9121102181, 9121102182 సెల్ నెంబర్ల ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రోటోకాల్ దుమారం

రసాభాసగా మండల సమావేశం

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రోటోకాల్ వివాదం తీవ్ర దుమారం రేపింది. తొలుత వేదికపై ఎంపిడిఒ, ఎంపిపి కూర్చున్నారు. అనంతరం ఎంపిడిఒ ఆహ్వానం మేరకు తహశీల్దార్ చిరంజీవి వేదికపై కూర్చున్నారు. అనంతరం సమావేశం ప్రాంగణంలోకి వచ్చిన కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డపాటి అరుణను ఎంపిడిఒ వేదికపై ఆహ్వానించారు. అందుకు ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మ అభ్యంతరం వ్యక్తం చేశారు. మండల పరిషత్ విధులు, నిబంధనల పుస్తకంలో సర్వసభ్య సమావేశం నిర్వహణకు ఎంపిపి, ఎంపిడిఒ మాత్రమే అర్హులు అని, జడ్‌పిటిసి, తహశీల్దారుకు వేదిక పై కూర్చునే హక్కు లేదని ఎంపిపి తెలిపారు. అయితే బొడ్డపాటి అరుణ రాష్ట్రస్థాయి పదవి ఉన్న తనను వేదిక మీదకు పిలిచి అవమానించడం ఏమిటని ఎంపిడిఒను నిలదీశారు. అనంతరం అరుణ సమావేశం ప్రాంగణం బయటకు వచ్చి పెద్ద పెద్దగా కేకలు



ఎంపిడిఒతో వాదిస్తున్న బొడ్డపాటి అరుణ

వేశారు. దీంతో ఎంపిడిఒ అరుణను మళ్లీ వేదిక పైకి ఆహ్వానించారు. దీంతో ఆమె వేదిక పైకి వచ్చి కూర్చున్నారు. అయితే అరుణ వేదిక మీదకు రావడానికి వీలులేదని ఎంపిపి స్పష్టం చేశారు. మండల పరిషత్ నిబంధనల పుస్తకాన్ని ఎంపిడిఒకు ఇచ్చి నిబంధనలకు మేరకు మాత్రమే సభ నిర్వహించాలని ఎంపిపి పట్టుపట్టారు. ఈ నేపథ్యంలో తహశీల్దారు చిరంజీవి సభా వేదికపై నుంచి దిగి కింద ఉన్న విఐపి కుర్చీలో కూర్చున్నారు. బొడ్డపాటి అరుణ కూడా తహశీల్దారు పక్కన కూర్చున్నారు. మండల మేజిస్ట్రేట్‌గా వేదిక పైకి రావాలని తహశీల్దారును ఎంపిడిఒ ఆహ్వానించారు. దీంతో బొడ్డుపాటి అరుణ తహశీల్దారు వస్తే నేను కూడా వేదిక పైకి వస్తానని చెప్పారు. దీంతో చివరకూ ఎంపిపి, ఎంపిడిఒ సమావేశాన్ని ప్రారంభించారు.

సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు : ఎంపిడిఒ

సమయపాలన పాటించని ఉద్యోగులకు మెమోలు జారీ చేస్తామని ఎంపిడిఒ అజిత సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు చిరంజీవి మాట్లాడుతూ భూముల రీసర్వే పాటికే ఏడు గ్రామాల్లో పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఇన్‌ఛార్జి అధికారి వర్షిణి , వివిధ శాఖల అధికారులు స్వర్ణలత, సుభాషిణి, డాక్టర్ వై. ధనలక్ష్మి, డాక్టర్ జి.విజయమాధవి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-పెద్దారవీడు

పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామంలోని ఎరువుల దుఖాణాలను మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి బుధవారం తనిఖీ చేశారు. ఎరువుల దుకాణదారులు స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు సక్రమంగా నిర్వహించక పోవటాన్ని గుర్తించి రూ.1,10,000 లక్షల విలువైన ఎరువులు ,పురుగు మందుల అమ్మకాలు నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎఒ అధికారిని కె.బుజ్జిబ్బాయి, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **గిద్దలూరు రూరల్ :** గిద్దలూరు పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఎఒ వై.విజయభాస్కర్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఎఒ మాట్లాడుతూ రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసిప్పుడు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. ఎరువులు, పురుగు మందుల అధిక ధరలకు విక్రయిస్తే సంబంధించి దుకాణం యాజమానిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలం గంజివారిపల్లి పంచాయతీ పరిధిలోని చెంచు గిరిజన గూడేల్లో చెంచుగిరిజనులకు విశ్వ చైతన్య శక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంజివారిపల్లి సర్పంచి దూగ్గెంపూడి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అరకొర వసతులతో దట్టమైన నల్లమల అటవీని నమ్ముకొని కాలం గడుపుతున్న చెంచు గిరిజనులకు సాయం చేసేందుకు దాతలు ముందుకు రావడం హర్షనీయమన్నారు. చిన్న వయస్సులోనే విశ్వ చైతన్య శక్తి చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి విజయ్, విష్ణు, శివ, సాయిరాజు పేదలకు సేవా కార్యక్రమాలు చేయడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల పరిధిలోని మీర్జాపేట రైతు భరోసా కేంద్రం పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఒ ఆర్.చంద్రశేఖర్ మాట్లాడుతూ వరి పంట సాగు చేసి ఇ-క్రాప్ నమోదు చేసుకున్న రైతులందరూ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. సాధారణ రకం ధాన్యం క్వింటా రూ.2040, గ్రేడ్ ఏ రకం రూ.2,060 ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులకు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కాశయ్య, సొసైటీ అధ్యక్షుడు కుందురు సత్యనారాయణరెడ్డి, సొసైటీ సిఇఒ కాశయ్య, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ ప్రసాద్, స్థానిక నాయకుడు రామసుబ్బారెడ్డి, ఎంపిటిసి రమేష్‌రెడ్డి, విఎఎ సావిత్రి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

'నైస్' విద్యార్థికి రైల్వే ఉద్యోగం

ప్రజాశక్తి-మార్కాపురం



రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్‌ఆర్‌బి) మంగళవారం ప్రకటించిన నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ (ఎన్‌టిపిసి) ఫేజ్-5కి సంబంధించి పార్ట్-1 ఫలితాల్లో మార్కాపురం పట్టణంలోని నేతాజి ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ (నైస్)లో శిక్షణ పొందిన విద్యార్థి దూదేకుల నాగూర్‌బాష దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ జోన్‌లో సీనియర్ కమర్షియల్ కమ్ టికెట్ క్లర్క్ ఉద్యోగానికి ఎంపికైనట్లు ఆ సంస్థ గౌరవ సలహాదారులు కాశిరెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే ఉద్యోగానికి ఎంపికైన నాగూర్‌బాషాను సంస్థ గౌరవసలహాదారులు కాశిరెడ్డి, అధ్యాపక బృందం తారక బ్రహ్మం, శేషు, రమణారెడ్డి, నబీ, గౌతమ్, ఫణీంద్ర తదితరులు అభినందించారు.

ప్రభుత్వ భూములను పరిశీంచిన జేసీ

ప్రజాశక్తి-పామూరు

రోడ్ల నిర్మాణానికి అవసమైన ప్రభుత్వ భూములను జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ బుధవారం పరిశీలించారు. మండల పరిధిలోని దూబ గుంట్ల, పామూరు, కోడిగుడ్ల పాడు, మోపాడు గ్రామాల్లో భూములను పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పట్ల రెవెన్యూ అధికారులు బాధ్యతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్‌డిఒసందీప్, తహశీల్దారు ప్రసాద్, ఆర్‌ఐ ప్రవీణ్‌కుమార్, సర్వేయర్ రమణయ్య, నిహారిక, విఆర్‌ఒలు రఫీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు పరిశీలన

పెద్దదోర్నాల : ప్రజలకు అనువైన చోట ఇంటి స్థలాలను అందజేసేందుకు కృషి చేస్తామని మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. మండలపరిధిలోని హసానాబాద్ వద్ద ఇటీవల పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేశారు. అయితే తమకు అక్కడ స్థలాలు వద్దని దోర్నాల సమీపంలో ఇంటి స్థలాలు ఇవ్వాలని గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారుల దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఆదేశాలకు సబ్ కలెక్టర్ సేతు మాధవన్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వేణుగోపాల్‌రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

ముసలయ్య చిరస్మరణీయుడు : బూచేపల్లి



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న బూచేపల్లి

చీమకుర్తి : కెవిపాలెం మాజీ సర్పంచి పమిడి ముసలయ్య చిర స్మరణీయుడని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. పమిడి ముసలయ్య 8 వర్ధంతి సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ పమిడి ముసలయ్య వర్ధంతి సందర్భంగా ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పమిడి వెంకటేశ్వర్లును అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, ఎంఇఒ టి. రవి, వైసిపి నాయకులు వై.మోహనరావు, బొడ్డు కోటేశ్వరరావు, కె.శేఖరరెడ్డి,ఓబులరెడ్డి, భీమన వెంకటరావు పాల్గొన్నారు.

రైల్వేలో ఉద్యోగానికి ఎంపికైన రియాజ్



మార్కాపురం : దక్షిణ మధ్య రైల్వే ప్రకటించిన ఫలితాల్లో మార్కాపురం పట్టణంలోని రామానుజన్ అకాడమి ఆఫ్ కాపింటీటివ్ ఎగ్జామ్స్ (రేస్) సంస్థలో శిక్షణ పొందిన షేక్ రియాజ్ సీనియర్ కమ్ టికెట్ క్లర్క్‌గా ఎంపికైనట్లు ఆ సంస్థ గౌరవ సలహాదారులు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని, డైరెక్టర్ బత్తుల లక్ష్మినారాయణలు బుధవారం తెలిపారు. ఉద్యోగం సాధించిన రియయాజ్‌ను రేస్ సంస్థ అధ్యాపక బృందం సత్కరించింది.

భూముల రీసర్వేపై సమీక్ష

ప్రజాశక్తి-పిసిపల్లి



అధికారులతో మాట్లాడుతున్న జేసీ

భూముల రీసర్వే పారదర్శకంగా చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. మండలంలోని ముద్దపాడు, చౌటగోగులపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న భూముల రీసర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం పెద అలవలపాడు సచివాలయంలో భూముల రీసర్వేపై అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రీసర్వేను త్వరగా పూర్తి చేయాల న్నారు. రీసర్వేలో రైతులను భాగస్వాములను చేయాలన్నారు. సర్వే సమయంలో వివాదాలు, సమస్యలు వస్తే అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. రీ సర్వే పూర్తి చేసేందుకు బృందాల సంఖ్యను పెంచాల న్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్‌డిఒ సందీప్‌కుమార్, ఏడీ సర్వేయర్ గౌస్‌బాషా, డిఐఎఫ్ సర్వేయర్ శేషగిరిరావు, తహశీల్దారు ఎస్.వెంకటేశ్వర్లు, విఆర్‌ఒలు హనుల్లాఖాన్, బి.మహేంద్రరెడ్డి, కె.సుబ్బారావు, మండల సర్వేయర్ రమేష్ పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** భూముల రీసర్వే వేగవంతంగా పూర్తి చేయాలని తహశీల్దారు కె రవీంద్రరెడ్డి తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో విఆర్‌ఒలు, ఆర్‌ఐలు, సర్వేయర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ భూ రీసర్వే సకాలంలో పూర్తి చేసే విధంగా వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు, విఆర్వోలు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో వసతుల కల్పన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్



విద్యుద్దీకరణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జగనన్న కాలనీలను సకల సదుపాయాలతో రాష్ట్ర ప్రభుత్వం సర్వంగా సుందరంగా తీర్చి దిద్దుతున్నట్లు ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. మార్కాపురం ఇడుపూరు గ్రామ సమీపంలోని జగనన్న-3 లేవుట్ కాలనీలో విద్యుద్ధీకరణ పనులను ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో రహదారులు, డ్రైనేజి, తాగునీరు, విద్యుత్ సదుపాయాలతో పాటు ఉద్యాన వనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాల భవనాల కోసం ప్రత్యేకంగా స్థలాలు కేటాయించినట్లు తెలిపారు. అనంతరం జగనన్న కాలనీ లేవుట్-1ను పరిశీలించారు. అక్కడ గృహ నిర్మాణ పనుల పురోగతి గురించి హౌసింగ్ అధికారులను అడిడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకష్ణ, వైస్. చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఎంపిపి పోరెడ్డి అరుణ, జడ్‌పిటిసి నారు బాపన్‌రెడ్డి, ఎంపిపి పోరెడ్డి అరుణ, ఇడుపూరు గ్రామ సర్పంచి వెన్నా మహేశ్వరి సుబ్బారెడ్డి, మార్కాపురం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గొలమరి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ గిరీష్ కుమార్, హౌసింగ్ డిఇ పవన్ కుమార్, విద్యుత్ శాఖ డిఇఇ టి.నాగేశ్వరరావు, ఎడిఎ నాయక్, హౌసింగ్ ఎఒ చందు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-వేటపాలెం

ముందస్తు సంక్రాంతి సంబరాలను చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రాలు ధరించిన విద్యార్థులు ఈ కార్యక్రమానికి వన్నె తెచ్చారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా సంక్రాంతి విశిష్టతను నేటి తరానికి అందించేలా సాగిన ఈ సంక్రాంతి సంబరాలలో మొదట సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. భోగి మంటలు వేసి భోగి యొక్క విశిష్టతను తెలియజేశారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ ఎంతో ఉత్సాహభరితంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం హర్షణీయమన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతిరూపమని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి మంటలు వెలిగిస్తున్న ప్రిన్సిపాల్ పొగడదండ రవికుమార్

పర్చూరు: పర్చూరు శారదా హైస్కూలులో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల వేషధారణలతో అలరించారు. రంగవల్లులు దిద్ది, బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. హరిదాసు వేషధారణలో విద్యార్థులు అదరగొట్టారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కృష్ణంశెట్టి రామకోటేశ్వరరావు, డైరెక్టర్ కె శారద, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, విద్యార్థులను అభినందించారు.

బీసీల ఐక్యతను చాటాలి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

పర్చూరు నియోజకవర్గ బీసీ అధ్యక్షులు గుంజి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పర్చూరు రోడ్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా బీసీ అధ్యక్షులు కుంచపు వీరాంజనేయులు బీసీల ఐక్యతను చాటి చెప్పడం కోసం ప్రతి గ్రామంలో ప్రతి బీసీ సోదరుడు చాకలి, కుమ్మరి, వడ్డెర, యాదవులు ఐక్యతతో కలిసి ఉండాలని కోరారు. బీసీలు అంతా ఒక తాటిమీదకు వచ్చి నామినేట్ పదవులు స్వీకరించాలని కోరుతూ బీసీలు కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. గుంజి అంకమ్మరావును ఇంకొల్లు గ్రామ అధ్యక్షులుగా నియమించారు. యద్దనపూడి మండల అధ్యక్షులుగా కుంచపు ఆదియను నియమించారు. వ్యవస్థాపకులు సూరిబాబు, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజి వెంకటరావు పాల్గొన్నారు.



పోలురాధ పోటీలను ప్రారంభిస్తున్న గొట్టిపాటి భరత్

పోలురాధ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-పర్చూరు

బాపట్ల జిల్లా పర్చూరు మండలం అన్నంభొట్లవారిపాలెంలో రాష్ట్ర స్థాయి పోలురాధ ఎడ్ల పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు పోలురాధ పోటీలు జరగనున్నాయి. ఈనెల 13వ తేదీ నుండి 7 రోజుల పాటు 35వ జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. పోటీలను తిలకించేందుకు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. పోలురాధ పోటీలను గురజాల వైసీపీ పరిశీలకులు గొట్టిపాటి భరత్ బుధవారం ప్రారంభించారు. పోలురాధ పోటీల అనంతరం జూనియర్స్, సీనియర్స్, పెద్దసైజు జాక్‌పాట్ తదితర విభాగాలలో బండలాగుడు పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. పోలురాధ పోటీలలో మొదటి రోజు 19 జట్లు తలపడుతున్నాయి. 50 కిలోల బరువున్న ఇసుక బస్తాను నాటు చక్రాల బండిని 8 నిమిషాలలో ఏ ఎడ్ల జత ఎక్కువ దూరం లాగితే ఆఎడ్ల జతను విజేతగా ప్రకటిస్తారని నిర్వాహకులు వివరించారు. కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ నరిశెట్టి ఆచార్యులు, వైసీపీ సీనియర్ నాయకులు తోకల కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

మూడోరోజు ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లులో జరుగుతున్న ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలకు 3వ రోజు బుధవారం ప్రజలు పోటెత్తారు. రోజు రోజుకూ ప్రజలు ఉత్సవాలను తిలకించేందుకు భారీగా తరలి వస్తున్నారు. సంక్రాంతి సంబరాలు క్రీడా ప్రాంగణంలోనే జరుపుకుంటున్నారు. ముగ్గుల పోటీలు, వంటల పోటీలు వంటి వినూత్న రకాల పోటీలు మహిళలకు నిర్వహిస్తున్నారు. శ్రీ సీతారామాజనేయ కోలాట సమాజం మాస్టారు జెట్టి పద్మావతి ఇంకొల్లు శ్రీ గౌతమి విద్యార్థులచే కోలాట ప్రదర్శన చేపట్టారు. అనంతరం పూసపాడు యూనివర్సల్ హైస్కూలు విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎన్‌టిఆర్ వేషధారణలో చేసి అందరినీ అబ్బురపరిచారు. చందు డాన్స్ అకాడమీ ఒంగోలు వారిచే శ్రీనివాస కళ్యాణం వైభవంగా జరిపారు. శ్రీనివాస కళ్యాణం చూసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.



కోలాటం వేస్తున్న ఇంకొల్లు శ్రీ గౌతమి విద్యార్థులు

బీసీ హాస్టళ్లలో అడ్మిషన్లు ఇవ్వాలి: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

నిజాంపట్నం, నగరం మండలాల్లో ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్లో ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు హాస్టళ్లలో అడ్మిషన్ ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌కు ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి మనోజ్ కుమార్, బి ఆర్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు హాస్టల్లో ఉండి చదువుకుంటామని అడ్మిషన్లు అడుగుతుంటే ఇవ్వకుండా నిజాంపట్నం, నగరం మండలాల్లో ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులను చేర్చుకోకుండా జీరో అడ్మిషన్లు అని చూపించి హాస్టళ్లను మూసివేయడానికి అధికారులు చేస్తున్న ప్రయత్నాలను వారు ఖండించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో హాస్టల్లో చేరడానికి విద్యార్థులు వస్తుంటే చేర్చుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. వెంటనే హాస్టళ్లను తెరిచి అడ్మిషన్లను ప్రారంభించాలని, లేకపోతే విద్యార్థులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు మనోజ్, ఆర్య

నేడు ఇంకొల్లులో వంటల పోటీలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఎన్‌టిఆర్ కళాపరిషత్ ఒంగోలు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా గురువారం ఇంకొల్లు హైస్కూలులో వంటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమవుతాయన్నారు. స్వీట్లు మాత్రమే వంట చేయాలి. ఎవరి సరుకులు, పొయ్యి వారే తెచ్చుకోవాలి. గెలుపొందిన వారికి రూ.3,116, రూ.2,116, రూ.1,116 బహుమతులు ఇస్తామన్నారు.

ఈ పంట నమోదు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-అద్దంకి

ఈ పంట నమోదు వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయాధికారి అబ్దుల్ సత్తార్ అన్నారు. మండలంలోని కొంగపాడులో ఈ పంట నమోదు ప్రక్రియను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ నెల 31వ తేదీ లోపు రబీలో సాగు చేసిన పంట మొత్తం నమోదు పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు రబీలో 6,800 ఎకరాలు సాగు అవ్వగా ఇప్పటివరకు 5,120 ఎకరాలు ఈ పంట నమోదు చేశామని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. ఈ నెల 15వ తేదీ లోపు పిఎం కిసాన్ ఈ కేవైసీ పూర్తి చేయాలని ఈ కేవైసీ చేయించుకోని రైతులకు పిఎం కిసాన్ అమౌంట్ జమ కాదని తెలిపారు.

విలేజ్ క్లినిక్ ద్వారా విస్తృత సేవలు

ప్రజాశక్తి-పంగులూరు

విలేజ్ క్లినికల్ ద్వారా ప్రజలకు విస్తతమైన సేవలు అందిస్తున్నట్లు మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామంలో గల విలేజ్ క్లినిక్ ఎంఎల్‌హెచ్ పి వాణి అన్నారు. బుధవారం 'ప్రజాశక్తి' సందర్శించినప్పుడు వాణి మాట్లాడారు. సచివాలయం దగ్గర విలేజ్ క్లినిక్ ఏర్పడిన తర్వాత ఆ సచివాలయం పరిధిలోని గ్రామీణ ప్రజలు కొద్దిపాటి అనారోగ్యం చేసినా విలేజ్ క్లినిక్‌కు వస్తున్నారని తెలిపారు. విలేజ్ క్లినిక్ ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రజల్లో ఆరోగ్యంపై కొంత భద్రత, అవగాహన ఏర్పడుతుందని ఆమె చెప్పారు. దగ్గర్లో ఆరోగ్యశాల ఉండటం వలన నిత్యం 20 మంది దాకా వస్తున్నారని, వారిని జాగ్రత్తగా పరీక్షించి మందులు ఇచ్చి పంపిస్తున్నామని ఆమె చెప్పారు. బిపీ, షుగర్ వ్యాధులకు, గర్భిణులకు ఐరన్, క్యాల్షియం ట్యాబ్లెట్లు, టిటి రెండు డోసులు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధకశక్తిని పెంచే టీకాలు వేస్తున్నామని చెప్పారు. 104 వాహనం గ్రామానికి వచ్చినప్పుడు తాము కూడా ఉండి ప్రజలకు సహకరిస్తున్నామని చెప్పారు. దెబ్బలు తగిలిన వారికి ఇక్కడ విలేజ్ క్లినిక్‌లో ప్రాథమిక వైద్యం చేస్తున్నామని తెలిపారు.



రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం

రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కరణం

ప్రజాశక్తి-చీరాల

పట్టణంలోని స్థానిక గడియార స్తంభం సెంటర్లో మున్సిపల్ కాంప్లెక్స్ పైన కౌన్సిలర్ మరియు ప్రొప్రైటర్ మించాల సాంబశివరావు నూతనంగా ఏర్పాటు చేసిన రావు గారి బిరియాని రెస్టారెంట్‌ను చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు ముఖ్యఅతిథులుగా హాజరై బుధవారం ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి రెస్టారెంట్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన సేవలను అందించి ప్రజల మన్నలను పొందాలని సూచించారు. ఆయన వెంట డిఎస్పీ శ్రీకాంత్, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, కౌన్సిలర్లు సుధా, స్వాతి, కంప అరుణ్, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రేపు గంగవరంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

గంగవరం ఆరోగ్య సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ఇంకొల్లు మండలం గంగవరంలో ఈ నెల 13వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వేదిక కన్వీనర్ కరి బాలచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. షుగర్, దంత వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. మందులు కావాల్సిన వారికి అతి తక్కువ ధరకు మందులు అందిస్తామన్నారు. వైద్య శిబిరంలో షుగర్ వైద్యులు డాక్టర్ మంచాల రమేష్‌బాబు, దంత వైద్యులు డాక్టర్ కె రాజేంద్ర వైద్య పరీక్షలు చేస్తారన్నారు. కళ్యాణ మండపం ఆవరణలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని బాలచంద్రం వివరించారు.

ప్రజాశక్తి విలేకరికి పితృ వియోగం

ప్రజాశక్తి-కర్లపాలెం



నందిపాటి సుబ్బారావు

పిట్టలవానిపాలెం ప్రజాశక్తి విలేకరి శ్రీరాం సునీల్ తండ్రి కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన నందిపాటి సుబ్బారావు(70) మృతి చెందారు. సుబ్బారావు ఈ నెల మూడో తేదీన యాజలి నుంచి కర్లపాలెం వైపు టీవీఎస్ వాహనంపై వెళుతుండగా కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను మెరుగైన వైద్యం కోసం గుంటూరు లలిత హాస్పటల్‌కు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతికి ప్రజాశక్తి ఒంగోలు ఎడిషన్ మేనేజర్ ఎంఎల్‌వి ప్రసాదరావు ప్రగాఢ సంతాపం తెలిపారు.

చెన్నుపాటి నాగేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-పర్చూరు



నివాళులర్పిస్తున్న రామనాథంబాబు

పర్చూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు చెన్నుపాటి నాగేశ్వరరావు (76) బుధవారం ఉదయం తిమ్మరాజుపాలెంలోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులుగా నాగేశ్వరరావు సేవలందించారు. పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఆయన మృతికి డిసిఎంఎస్ మాజీ చైర్మన్ రావి రామనాథంబాబు, ఇనగల్లు సర్పంచ్ ఎన్ విపిన్‌బాబు, వై హరిప్రసాద్, రావి లీలాకృష్ణ, చెన్నుపాటి సూర్యం నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ప్రభుత్వ పథకాలతో

భవిష్యత్తును చక్కదిద్దుకోవాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును చక్కదిద్దుకోవాలని కలెక్టర్ కె.విజయకష్ణన్ తెలిపారు. బడుగు వికాసం, పి.ఎమ్. ఇ.జి.పి. పథకాల ద్వారా పొదుపు మహిళలకు యూనిట్ల పంపిణీ కార్యక్రమం డి.ఆర్.డి.ఎ. ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జరిగింది. అనంతరం బడుగు వికాసం పథకం కింద 29 యూనిట్లు, పి.ఎమ్. ఇ.జి.పి. కింద 95 యూనిట్లు, పి.ఎమ్.ఎఫ్.ఎమ్.ఇ. కింద మరో 20 యూనిట్లను జిల్లా కలెక్టర్ విజయకష్ణన్, ఏ.పి. లెజిస్లేటివ్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్.ఎల్.సి. పోతుల సునీత ద్వారా లబ్ధిదారులైన మహిళలకు పంపిణీ చేశారు. మహిళలు ఆత్మగౌరవంతో అభివృద్ధి చెందడానికి అవసరమైన వనరులను ప్రభుత్వం కల్పిస్తుందని కలెక్టర్ చెప్పారు. స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రధమ స్థాయిలో నిలిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు మంజూరు చేసిన యూనిట్లు సమర్థంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు. మహిళలు అన్ని రంగాలలో అభివద్ధి చెందడానికి వివిధ పథకాలు అమలు చేస్తుందని ఏ.పి. లెజిస్లేటివ్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వారికి ప్రయోజనం కలిగించే పథకాలనే ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి మంచి పాలన చేస్తున్నారని వివరించారు. బాపట్ల జిల్లా అభివద్ధిలో పయనిస్తుందని చెప్పారు. భవిష్యత్తులో మరింత అభివద్ధి చెందడానికి జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటుందని శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత చెప్పారు. కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. పి.డి. బి. అర్జునరావు, పరిశ్రమల శాఖ జి.ఎమ్. మదన్ మోహన్, గ్రామీణ ఖాదీ బోర్డు అధికారి రమేష్, ఎల్.డి.ఎమ్. కష్ణానాయక్, డి.ఆర్.డి.ఎ., మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులు, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

చిరు వ్యాపారులకు అండగా ప్రభుత్వం

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

చిరు వ్యాపారులు, చేతి వత్తుల వారు అధికవడ్డీల బారిన పడకుండా గౌరవప్రదంగా జీవించేలా ప్రభుత్వం అండగా ఉంటోందని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. జగనన్న తోడు పథకంలో భాగంగా అర్హులకు రుణాల పంపిణీ, సకాలంలో వడ్డీలు చెల్లించిన వారికి వాటిని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో రీయింబర్స్‌మెంట్ చేస్తున్న సందర్భంగా బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోని లబ్ధిదారులకు ఆయన బ్యాంకు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకంలో ప్రస్తుతం ఆరో విడతలో 26,888 మందికి రూ.52,23,661 వడ్డీ రీయింబర్స్‌మెంట్ వర్తించినట్లు తెలిపారు. వీరిలో గ్రామీణ ప్రాంతాలలో 15,943 మందికి రూ.27,51,708, పట్టణ ప్రాంతాలలో 10,945 మందికి రూ.24,71,954 చొప్పున ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. ప్రస్తుత విడతలో రుణాల రూపంలో జిల్లాలో 18,166 మందికి రూ.18.22 కోట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మెరుగైన జీవనోపాధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిఆర్‌డిఏ పీడీ బి.బాబూరావు, మెప్మా పీడీ టి.రవికుమార్, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ ఉషారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్


ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ వైద్యఖర్చులకు ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. పిసిపల్లి మండలం దరిమడుగు గ్రామవాసి పాలేపు జ్యోతికి వైద్య ఖర్చులకు ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం, పిసిపల్లి మండల సంఘం ఆధ్వర్యంలో సేకరించిన రూ.నగదు 61,132 నగదును ఒంగోలులోని రిమ్స్ హాస్పిటల్‌లో జ్యోతిని పరామర్శించి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులెవరూ కూడా వైద్యానికి, విద్యకి ఇబ్బంది పడకూడదనే నినాదంతో సంఘం పనిచేస్తుందన్నారు. విరాళాలు అందజేసిన దాతలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుతారం శ్రీనివాసులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదుమూడి రవి, ప్రసాద్, వినుకొండ శ్యామల, రాష్ట్ర కార్యదర్శి పొన్నపల్లి బ్రహ్మానందం, పిసిపల్లి మండల అధ్యక్షులు మారెళ్ళ నరసింహచారి, మండల ప్రధాన కార్యదర్శి అమ్మనబ్రోలు శివరామయ్య, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సూతరం సదా విశ్వకర్మ, మాజీ అధ్యక్షులు పత్తిపాటి వీరాచారి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరాలపై పటిష్ట నిఘా

ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా



బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదే శాల మేరకు బాపట్ల పట్టణంలోని ఇస్లాం పేటలో కోడి కత్తుల తయారీ స్థావరంపై దాడి చేసి 250 కోడికత్తులను పోలీస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందేలు నిర్వహించేందుకు బాపట్ల పట్టణంలో కోడి కత్తులు తయారు చేస్తున్నారని వచ్చిన సమాచారంతో సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఎండి రఫీ స్టేషన్ సిబ్బందితో కలిసి కోడి కత్తులు తయారు చేస్తున్న స్థావరంపై దాడి చేశారు. 250 కోడి కత్తులను, కత్తులు పదును పెట్టే మిషన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కోడి కత్తులు తయారు చేస్తున్న షేక్ బాషా ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ జిల్లాలో కోడిపందేలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దష్టి సారించామని, జిల్లాలో గతంలో కోడిపందేలు ఆడుతూ పట్టుబడిన వారిని మరలా కోడి పందేలలో పాల్గొనకుండా 968 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. బైండోవర్ చేసిన తర్వాత కూడా తీరు మార్చుకోకపోతే అలాంటి వారిని న్యాయస్థానం ఎదుట హాజరు పరిచి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈఎంటి, పైలెట్లకు

ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సిఎం ఇచ్చిన హామీ ఇచ్చిన మేరకు 108 సర్వీస్‌లో పనిచేస్తున్న ఈఎంటి, పైలెట్లను అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలని 108 సర్వీస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూని యన్ జిల్లా అధ్యక్షులు టి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. 108 సర్వీస్‌లో పనిచేస్తున్న వారికి ఉద్యోగభద్రత కల్పిం చాలని కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలు కలెక్టరేట్ నుంచి నెల్లూరు బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో శ్రీనివాసులు మాట్లాడుతూ ఎనిమిది గంటల పనివిధానాన్ని అమలు చేయాలని, ఏఈఎంఎస్ చిన్నచిన్న కారణాలతో తొలగించిన ఉద్యోగులందరినీ విధుల్లోకి తీసుకోవాలన్నారు. సమాన పనికి సమాన వేతనం, ఈఎంటిలకు రూ.30,000 పైలెట్లకు రూ.28,000 అందరికీ అందించాలన్నారు. ఏఈఎంఎస్ యాజమాన్యం చెల్లించాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ వాటాను వారే చెల్లించేటట్లుగా ఉద్యోగి వాటాను మాత్రమే జీతంలో కట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నియామకాలలో సర్వీస్ వెయిటేజీ అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏవోను 108 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కాలం సుబ్బారావు ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో 108 సర్వీస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెన్నా గాలిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ భాస్కర్, అన్ని డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు, 108 ఉద్యోగులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బాల్యవివాహాలు జరగకుండా చర్యలు

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ స్పందన సమావేశం హాలులో జిల్లా కలెక్టర్ నాడు-నేడు కార్యక్రమం క్రింద జరుగుతున్న కార్యక్రమాలపై విద్యాశాఖ అధికారులు, సర్వశిక్ష అభియాన్, పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజినీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 610 మంది బడి ఈడు పిల్లలు బయట ఉన్నారన్నారు. జిల్లాలో మండల విద్యాశాఖ అధికారులు బడి మాని వేసిన పిల్లలు ఎక్కడ ఉన్నారనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా 7, 8 తరగతుల ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేయడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. బాల్య వివాహాల మీద అధికారులకు ఎన్నిసార్లు చెప్పాలని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాల్య వివాహాలు చేసుకున్న పిల్లలను గుర్తించి వారిని గురుకుల పాఠశాలలో చేర్పించాలన్నారు. జిల్లాలో నాడు-నేడు కార్యక్రమం క్రింద 543 పాఠశాలలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నాడు-నేడు పనులు చేయడానికి ప్రభుత్వం రూ.38 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు రూ 35 కోట్లు ఖర్చు చేసినట్లు నివేదికలు ఇచ్చారన్నారు. పనులు పూర్తి చేసి మిగిలిన 3 కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేయాలని అధికారులను ఆదేశించారు. నాడు-నేడు కార్యక్రమం కింద పూర్తిచేసిన పనులు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, పంచాయతీ రాజ్ ఎస్.ఇ శ్రీనివాస్, గ్రామీణ నీటిసరఫరా శాఖ ఎస్.ఇ విద్యాసాగర్, ఎస్.ఎస్.ఏ ఇ.ఇ సదాశివరావు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

భైరవకోనలో ప్రకాశం, బాపట్ల ఎస్పీలు

ప్రజాశక్తి-సిఎస్‌పురం

మండల పరిధిలోని భైరవ కోనలో వెలసిన శ్రీభైరవేశ్వరస్వామి వారి దేవస్థానాన్ని ఎస్‌పి మలికగర్గ్, బాపట్ల ఎస్‌పి వకుల్‌జిందాల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ చైర్మెన్ సిద్దు రమణారెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో డిఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి, కనిగిరి సిఐ బి.పాపారావు, పామూరు సిఐ కె.శ్రీనివాసరావు, సిఎస్.పురం మండలం ఎస్ఐ పి.అనిల్‌కుమార్, హెచ్‌ఎంపాడు ఎస్ఐ జి.కష్ణపావని, దేవస్థాన సిబ్బంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు చేస్తున్న ఎస్పీలు మల్లికగర్గ్, వకుల్‌జిందాల్

ప్రభుత్వ బ్యాంకు సేవలపై అవగాహన

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

ప్రభుత్వ బ్యాంకుల సేవలపై, కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలపై అందరు అవగాహన పెంచుకోవాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు పేర్నమిట్ట బ్రాంచ్ మేనేజర్ ఆసియా తెలియజేశారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలపై, ఇన్సూరెన్స్ స్కీములపై, బ్యాంకు సేవలపై స్థానిక మున్సిపల్ హైస్కూల్‌లో బ్యాంకు ఆధ్వర్యంలో కళాజాతా బందం సభ్యులు పాటలు, నాటికల రూపంలో తెలియజేశారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, కళాజాతా టీం సభ్యులు పాల్గొన్నారు.